క్లుప్తంగా

మెప్మా బజార్‌లో విక్రయాలు

మచిలీపట్నంటౌన్: వీఎంసీ కార్యాలయం వద్ద నగరంలోని డ్వాక్రా సంఘాల సభ్యులు శనివారం మెప్మాబజార్ ఏర్పాటు చేశారు. దీనిలో వారు తయారు చేసిన పలు వస్తువులు, ఆహార పదార్థాలను అక్కడ ఏర్పాటు చేసిన దుకాణాల్లో అమ్మకాలు జరిపారు. షాపులను మెప్మా కమ్యూనిటీ మిషన్ మేనేజర్ ఆనంద్ ప్రారంభించారు. కార్యక్రమాన్ని కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు పర్యవేక్షించారు.

పరామర్శ



మోపిదేవి: మోపిదేవిలో ఇటీవల బండి ఆదిశేషు, పెనమాల వెంకటేశ్వరరావు గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయనతోపాటు వైసీపీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చోడబత్తిన పూర్ణచంద్రరావు(ఎక్స్ ఆర్మీ), నందిగం శ్రీనివాసరావు, చిరువోలు పూర్ణచంద్రరావు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పశుసంపద వృద్ధికి గోకులం షెడ్లు

మంత్రి కొల్లు రవీంద్ర

కోనేరుసెంటర్: జిల్లాలో పశుసంపద వృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశుపోషకులు మినీగోకులం షెడ్లు నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

బందరు మండలం అరిసెపల్లిలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీగోకులం షెడ్డును ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఆరు పశువులు ఉన్నవారు మినీగోకులం షెడ్డు నిర్మించుకునేందుకు రూ.2.30లక్షలు, నాలుగు పశువుల షెడ్డు నిర్మాణానికి రూ.1.85లక్షలు, రెండు పశువుల షెడ్డు నిర్మాణానికి రూ.1.15లక్షలు, 50 గొర్రెలు కలిగిన లబ్ధిదారులు షెడ్డు నిర్మించుకునేందుకు రూ.2.30 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద జిల్లావ్యాప్తంగా 25 మండలాల్లో దాదాపు 1,0081 మినీ గోకులం షెడ్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వీటిలో ఇప్పటికే 412 షెడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇందుకోసం రూ.97.32కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.



గోకులం షెడ్డును ప్రారంభించి పశువులకు గ్రాసం అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వర రావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కుంచె నాని, తలారి సోమశేఖర్, డ్వామా పీడీ కేవీ శివప్రసాద్, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కృత్తివెన్ను: మండలంలోని మునిపెడ గ్రామసమీపంలో 216 జాతీయ రహదారిపై ఓవ్యాన్, మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న ఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. కృత్తివెన్ను ఎస్ఐ పైడిబాబు కథనం మేరకు మండలంలోని పల్లెపాలెం పంచాయతీ పెన్నమదిబ్బ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి ప్రభాకరరావు (60) తన ద్విచక్రవాహనంపై బంటుమిల్లి వెళ్తుండగా మునిపెడ సమీపంలో ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీ కొట్టింది. ఘటనలో ప్రభాకరరావు తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ప్రభాకరరావు మృతదేహాన్ని, ఆయన బంధువులకు అప్పగించినట్లు వివరించారు.



మృతుడు ప్రభాకరరావు

వడ్డీ వ్యాపారిది కిరాయి హత్యా?

- ఆస్తికోసం ఇంటిసమీపంలోని వ్యక్తే హత్య చేయించాడా..
- హత్య వ్యవహారం బంధువుల్లో ఒకరికి ముందే తెలుసా?
- పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న ఆయా అంశాలు

కోనేరుసెంటర్: మచిలీపట్నంలో కలకలం రేపిన వడ్డీ వ్యాపారి అడపాల రవికుమార్ హత్యకేసుకు సంబంధించిన దర్యాప్తు అనేక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పోలీసులు సైతం అవాక్కయ్యే వాస్తవాలు వెలుగు చూస్తున్నట్లు సమాచారం. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని భావించగా, పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్న కొద్దీ అవాక్కయ్యే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..చిలకలపూడికి చెందిన వడ్డీ వ్యాపారి అడపాల రవికుమార్ (50) కోట్లాది రూపాయల ఆస్తులు కలిగి ఉన్నాడు. కుటుంబ కలహాల కారణంగా భార్య అతనికి దూరంగా ఉంటుండగా కుమార్తె ధాత్రి, ఆమె అమ్మమ్మ కలిసి నివసిస్తున్నారు. అయితే రవి ఇంటికి సమీపంలో ఉండే ఓ యువకుడు అతని కుమార్తెతో పరిచయం పెంచుకునేందుకు ప్రయత్నిస్తుండగా, రవి అతని ఆటలు సాగనివ్వలేదు. దీంతో రవిని ఎలాగైనా అడ్డు తొలగించి అతని కుమార్తెతో పాటు కోట్లాది ఆస్తిని కాజేయాలని భావించిన సదరు యువకుడు, నవీన్‌మిట్టల్‌కాలనీకి చెందిన ఓ ట్యాక్సీడ్రైవర్ మధ్యవర్తిత్వంతో ఓ లారీడ్రైవర్ ద్వారా రవిని హత్య చేయించేందుకు రూ.3లక్షలకు కిరాయి కుదుర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలినట్లు తెలిసింది.



అడపాల రవి (ఫైల్)

మూడునెలలుగా హత్యకు ప్లాన్..

ఒప్పందం ప్రకారం సదరు యువకుడు, లారీడ్రైవర్‌కు దశలవారీగా లక్షకుపైగా నగదు ఇచ్చారు. హత్యానంతరం మిగిలిన మొత్తం చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం మేరకు వడ్డీవ్యాపారి రవిని హత్య చేయించేందుకు హంతకులు మూడునెలలుగా అతన్ని వెంబడిస్తున్నారు. పోలీసులకు అనుమానం రాకుండా యాక్సిడెంట్ రూపంలో రవిని చంపేందుకు పలుమార్లు యత్నించారు. ఈక్రమంలో వారంరోజుల కిందట మద్యం మత్తులో హతుడు రవి ఇంటికి వెళ్తుండగా రాత్రి 11.30 గంటల సమయంలో అతనిని అనుసరించిన లారీడ్రైవర్, మరో ఇద్దరు వ్యక్తులు పరాసుపేట సెంటర్‌కు సమీపంలో కారుతో ఢీకొట్టి చంపేందుకు ప్రయత్నించిన విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. కారు ఢీకొన్న సంఘటనను బంధుమిత్రులతో కలసి విశ్లేషించుకున్న అనంతరం ప్రాణాలు తీసేటంత శత్రువులు లేరని భావించిన రవి యథావిధిగా తన కార్యకలాపాల్లో నిమగ్నం కాగా, ఈనెల 8వ తేదీ అర్ధరాత్రి రవిని అతని ఇంటి ముందే హంతకులు కత్తులతో దారుణంగా పొడిచిచంపారు.

పోలీసు దర్యాప్తుపైనా అనుమానాలు..

ఇదిలా ఉండగా ఈ కేసుకు సంబంధించి పోలీసులు చేపట్టిన దర్యాప్తులోనూ అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కేసును పక్కదోవ పట్టిస్తూ హంతకులు శిక్ష నుంచి తప్పించుకునేందుకు వీలు కల్పించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. అందుకు మృతుని కుమార్తెనే పావుగా ఉపయోగించి హంతకులకు కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్నారని భావిస్తున్నారు. రవిని హత్య చేయడంలో పైన లుగురితోపాటు మరో కీలకమైన వ్యక్తి హస్తం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు దర్యాప్తుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి రవి హత్యకు సంబంధించి విచారణ సజావుగా జరిగేలా చూడటం ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

యువతకు స్ఫూర్తి.. ఓబన్న



కోడూరులో ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘ నేతలు



ఓబన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్పీ గంగాధరరావు

కోనేరుసెంటర్: యువతకు స్ఫూర్తి వడ్డె ఓబన్న అని ఎస్పీ గంగాధరరావు చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ ఆర్. గంగాధర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న 19వ శతాబ్దంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన గిరిజన నాయకుడన్నారు.

ఓబన్న కథ ప్రముఖ పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటంతో ముడిపడి ఉందని, నరసింహారెడ్డికి సలహాదారుగా, సైనిక కమాండర్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడదగినవన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు , ఆర్ఐ అడ్మిన్ ఎం. సతీష్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోడూరు: రేనాటి ఉద్యమకారుడు, స్వతంత్ర ఉద్యమ వీరుడు వడ్డే ఓబన్న జయంతిని వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాసరావుఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి నివాళలర్పించారు. బ్రిటీష్ కాలంలో పాలెగాళ్ల సైన్యాధ్యక్షుడిగా ఓబన్న కీలక పాత్ర పోషించడంతో పాటు దట్టమైన నల్లమల అడవుల్లో సైతం ఆంగ్లేయులను ఊచకోత కోసి ఉరుకులు పెట్టించిన ఘనత ఓబన్నకే దక్కుతుందని సంఘ నేతలు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికారికరంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా కేక్‌ను కట్ చేశారు. బీసీ సంఘం మండలాధ్యక్షుడు కొండవీటి సురేష్, బీసీ, వడ్డేర సంఘ నేతలు లంకే యుగంధరరావు, వేముల వెంకటేశ్వరరావు, యార్లగడ్డ ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

బీటీఏ 'కృష్ణా' కార్యవర్గం ఎన్నిక

మచిలీపట్నంటౌన్: బహుజన టీచర్స్ అసోసియేషన్ (అమరావతి) సంఘ కృష్ణా జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చేబ్రోలు శరత్‌చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో బైపాస్‌రోడ్డులోని సంఘ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. దీనిలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా లంకిపల్లి రామచంద్రరావు (నిడుమోలు), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ అజ్మతుల్లా (కంచా కోడూరు) అసోసియేట్ అధ్యక్షుడిగా కందిమళ్ల శ్రీనివాసరావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బట్టా రవికుమార్, ట్రెజరర్‌గా సైకం వెంకట్రావు, ఉపాధ్యక్షునిగా గౌతమ్ ప్రసాద్, కార్యదర్శిగా దైవకాంత్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. సమావేశంలో తొలుత కానూరులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఇటీవల స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన, జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన అజ్మతుల్లాను ఘనంగా సన్మానించామని తెలిపారు.

వైష్ణవాలయాల్లో కూడారై



నాగాయలంక: గ్రామంలోని సబ్బినేనిబజారు శ్రీకోదండ రామాలయంలో శనివారం ధనుర్మాసంలో కీలకమైన కూడారై ఉత్సవం ఘనంగా జరిగింది. దీవి మురళీ ఆచార్యులు బ్రహ్మత్వంలో సీతారామ చంద్రులు, గోదాదేవికి ప్రత్యేక పూజ చేశారు. చిన్నపాటి ప్రత్యేక గిన్నెల్లో ఏర్పాటు చేసిన గోదాదేవి శ్రీకృష్ణ ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ఎస్‌బీబీవీ ప్రసాద్ పర్యవేక్షణలో సబ్బినేని సుజాత, తలశిల వెంకటలక్ష్మి, సబ్బినేని శివకుమారి, సబ్బినేని కల్యాణి తదితరులు పాల్గొన్నారు. నాగాయలంకలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వేకువజాము నుంచి విశేష పూజలు చేశారు.

కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు

ఘంటసాల: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ బి.విజయప్రసాద్ హెచ్చరించారు ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎండీయూ వాహనాల ద్వారా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మైక్ ప్రచారాన్ని శనివారం తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు, ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఘంటసాల మండలంలో కోడి పందేలు నిర్వహించినా, పాల్గొన్నా నేరమని తెలిపారు. పీడీఎస్ డీటీ కొడాలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఘంటసాల మండలంలోని తొమ్మిది ఎండీయూ వాహనాల ద్వారా కోడిపందేలు నిర్వహించవద్దని కోరుతూ విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.శ్రీనివాస్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, ఎండీయూ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.



ఎండీయూ వాహనాలతో ప్రచారాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ విజయప్రసాద్

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



ఘటనాస్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్న మృతులు, క్షతగాత్రులు

కృత్తివెన్ను: ఆగిఉన్న లారీని కారు ఢీకొట్టిన ఘటనలో కృత్తివెన్ను మండలం అడ్డపర్రుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందిన చెందారు. మృతుల బంధువుల కథనం మేరకు..వివరాల్లోకి వెళితే కృత్తివెన్ను మండలం సీతనపల్లి పంచాయతీ అడ్డపర్రకు చెందిన కరింశెట్టి బాలనాగేశ్వరరావు కుటుంబం రెండేళ్లుగా ఉండే పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నివాసముంటోంది. బాలనాగేశ్వరరావు కుమారులు మధు, శివన్నారాయణ, చిన్నకోడలు దివ్య తేజశ్విని, కుమార్తె ప్రసన్న, అల్లుడు ప్రసాద్, చిన్న కుమారుని అత్త కలసి అన్నవరం వెళ్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి వద్ద శనివారం తెల్లవారుజామున ఆగిఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈఘటనలో నాగేశ్వరరావు కుమారుడు శివన్నారాయణ, కోడలు దివ్య తేజశ్విని, అల్లుడు ప్రసాద్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలినవారు తీవ్రగాయాలతో శంఖవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రమాదంలో మృతి చెందడంతో అడ్డపర్రలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రేపటి నుంచి పూటీ లాగుడు బల ప్రదర్శనలు



ఘంటసాల: మన ఊరు – మన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఘంటసాల జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో సోమవారం నుంచి రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభాల నాటుబండి, పూటీ లాగుడు బల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా హైస్కూల్ గ్రౌండ్‌లో వృషభాల పూటీ లాగుడు బల ప్రదర్శనకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో దోనేపూడి రవిశంకర్, కాకుమాని రంగారావు, గొర్రెపాటి శ్రీనివాస్, వేములపల్లి రాంబాబు, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గుడివాడ పురపాలక సంఘం

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 1494/2024/ఇ1, తేది. 10-01-2025

పని వివరము	: గుడివాడ పురపాలక సంఘం నందు వివిధ రకములైన 6 పనులకు అంచనా విలువ రూ. 46.87 లక్షలకు టెండర్లు పిలుచు నిమిత్తం.
టెండరు పిలుచు తేదీ	: 11-01-2025
టెండరు ఆఖరు తేదీ	: 16-01-2025
చిరునామా	: మున్సిపల్ కమీషనర్, గుడివాడ.
పిన్‌కోడ్	: 521 301.
ఫోన్ నెం.	: 98499 05821, 98499 07219

ఇతర వివరముల కొరకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

కమీషనర్, గుడివాడ పురపాలక సంఘం.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

రియల్ ఎస్టేట్స్, ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, హాస్పిటల్స్ | ఫర్నీచర్ షోరూమ్స్, స్కూల్ & కాలేజెస్, వైరస్ & హార్డ్‌వేర్, ఈవెంట్స్ | జ్యూయలరీస్, హోటల్స్, స్వీట్స్ & బేకరీస్, ఎగ్జిబిషన్ సేల్స్

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25442

విజయవాడ,1 టౌన్ భవానీపురం	9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9010223734
2 టౌన్, గాంధీనగర్	9010201611	అవనిగడ్డ - 7995566983	నందిగామ - 7995092114
మొగల్రాజపురం, బందరు రోడ్డు	9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
పటమట, పెనమలూరు	9912220539	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
		నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
		గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400. 022-40603100. వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141. 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : మచిలీపట్నం

అనుబంధం - IV-A (రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / హామీదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనపు తేది & విధం	ఆస్తి వివరాలు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
[illegible]	రూ.1,09,84,032/- ... (27.01.2023 వరకు వడ్డీ ...) ... MCLPMTF1608310015 ... డిమాండ్ నోటీసు తేది : 27-01-2023	02-03-2024 భౌతిక స్వాధీనం; ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు	[illegible] ... రిజర్వు ధర మొత్తం : రూ.80,75,000/- ఇఎండి మొత్తం : రూ.8,07,500/- బిడ్ పెంపుదల : రూ. 5,000/- ... చివరి తేది : 18-02-2025, సమయం : ఉ॥ 10.00 గంట నుండి సా॥ 5.00 గంటల వరకు	... RTGS/ NEFT ద్వారా ... శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట ... ఖాతా నెం: 230010200006265, IFSC కోడ్ : UTIB0000230	20 ఫిబ్రవరి, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు	డి. శ్రీనివాసరావు 9959516668. కె.సి.హెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 08-02-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), రూల్ 9(1) క్రింద 30/15 రోజుల చట్టబద్ధ ప్రకటన

[illegible] తేది.20-02-2025 [illegible]

[illegible] VIVEK ARORA <vivek.arora@samil.in> [illegible] మొబైల్ నెం.9959516668 [illegible] (https://eauctions.Samil.in/home) [illegible] https://eauctions.Samil.in/home [illegible] https://www.shriramfinance.in/auction [illegible]

ప్రదేశం : విజయవాడ, తేది : 11-01-2025 | అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

■ గొల్లపూడి, రాయనపాడు, కండిశపల్లి పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్లు, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలచిన వారు సంప్రదించండి ✆ 92469 61688

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ,మంగళగిరి,తాడికొండ,రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర॥ 9848778855

FLAT FOR SALE

■ కానూరులో, PVP సిద్ధార్థ కాలేజ్ & క్యాంపస్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర శ్రీ మహేశ్వర టవర్స్‌లో E/F, 2 BHK (1300 S.ft) ఫ్లాట్ 43 లక్షలకు అమ్మకం, 5th ఫ్లోర్, లిఫ్ట్, Car పార్కింగ్, జనరేటర్ కలదు. 4 yrs old. ✆ 98661 49659

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో 4th ఫ్లోర్, E/F, W/F ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK రెండు ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ) Ready to Occupy. Price 53 Lakhs. ✆ 98492 42413

■ కానూరు, గౌరీశంకర్ నగర్‌లో 1300 S.ft. 2 BHK, 1700 S.ft. 3 BHK డీలక్స్ ఫ్లాట్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్, 100% బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 76719 22845

PLOT FOR SALE

■ VJA పోరంకి వెంకటాపురం, సీతాపురం, AVM కాలనీల్లో 240, 260 చ.గ. & పెనమలూరు హరివిల్లు వెంచర్‌లో 183, 335, 366, 550 గ. ఇండ్ల మధ్య CRDA ప్లాట్లు కలవు ✆ 92464 73929

■ సంక్రాంతి ఆఫర్ : "8 గ్రా॥ గోల్డ్ ఫ్రీ". వేగంగా అభివృద్ధి చెందుతున్న కంచికచర్ల - అమరావతి ORR కి 300 మీ॥ ల దగ్గర 60 అ॥ రోడ్డుకు, ఇళ్ళ ప్రక్కన CRDA వెంచర్. స్పాట్‌రి. ఫోన్ : 73872 04349

■ హైదరాబాద్, హయత్‌నగర్, వనమముల, పెద్ద అంబర్‌పేట్,కోహెడ,జన చైతన్య,బాటా సింగారం, శ్రీమిత్ర, గ్రీన్ సిటీలో ప్లాట్లు అమ్మ/కొన బడును. నో బ్రోకర్స్. 9666912111, 9553873999

■ కంచికచర్ల (మం) గండేపల్లిలో ఇళ్ళ మధ్యలో స్థలము అమ్మకము చ.గ.1కి రేటు 4000 ద.మీటర్ల పొలములు స్థలములు అమ్మాలన్నా కొనాలన్నా ఫోన్ నం. 9392323416

TOLET COMMERCIAL

■ నున్న మెయిన్ రోడ్డు ప్రక్కన 60 KVA కరెంటుతో 10000 చదరపు గజాల షెడ్డు గోడౌన్‌కు, పరిశ్రమలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : ✆ 83176 49046, 97019 20222

COMMERCIAL SPACE FOR SALE

■ కమర్షియల్ బిల్డింగ్: అమ్మకం 1700 చ॥గ॥ స్థలము విత్ OC 19000 S.Ft 1st & 2nd ఫ్లోర్స్ కలిపి స్టిల్ట్ పార్కింగ్ 9000 S.Ft., 2 లిఫ్ట్‌లతో విజయవాడ అయోధ్య నగర్ ఒల్డ్ రాఘవేంద్ర థియేటర్ సంప్ర: 9292952999

SERVICES

■ విద్యాసంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10% సాలుసరి చక్రవడ్డీకు కావలెను. ప్రతి నెలా వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. ✆ 89859 17897, 94402 80263.

WANTED

■ విజయవాడ సిటీ & తాడేపల్లి పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపర్స్, టెలికాలర్స్, మార్కెటింగ్ & ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. ✆ 99595 95903 పార్ట్ టైమ్ సె॥ గార్డ్స్ కావలెను.

■ విజయవాడలోని ఒక ప్రముఖ చర్చికి కీ బోర్డు ప్లే చేయగలిగే వర్షిప్ లీడర్ కావలెను. దైవ అనుభవము, మంచి నడవడిక మరియు పరిశుద్ధాత్మ నడిపింపు కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 94929 79957

■ రూ. 100/- ధర గల మా ప్రొడక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులు కావలెను. వయస్సు 20 సం. నుండి 40 సం. లోపు. D.A + శాలరీ రూ. 9 వేలు నుండి రూ. 50 వేలు. ✆ 83175 28192

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 16-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 91332 71122, 95534 61177

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విజయవాడ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 16-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 95420 47788, 92814 52843

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 డ్రైవింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 91771 77244

■ 8K న్యూస్ appలో వర్క్ చేయడానికి న్యూస్ మీద అవగాహన ఉన్న తెలుగు టైపింగ్ వచ్చిన వాళ్ళు యాంకర్స్, Backend వర్క్ చేయడానికి కం॥ నాలెడ్జి ఉన్నవారు కావలెను. Cont: 77999 88337

■ మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1 పోస్ట్ & లేడీ టెలీ కాలర్స్ - 10 పోస్ట్. ప్రముఖ ఆఫీస్ నందు పని చేయుటకు కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ కలవు. Qlf : 10th/ ఇంటర్, కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. జాబ్ లొకేషన్: విజయవాడ ✆ 99124 21589, 99669 88544

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు పార్ట్/ ఫుల్ టైమ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్ పర్సన్స్, డిజిటల్ మార్కెటింగ్ వచ్చినవారు కావలెను. సంప్ర ✆ 84999 40666, 84999 50666

■ బుక్ వర్క్ నందు పనిచేయుటకు (ప్రూఫ్ రీడర్స్) DTP ఆపరేటర్స్, లేడి టెలికాలర్స్ కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో సంప్రదించగలరు. 9550483720

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం,HYD.8317512135

■ Wanted Electrical Field Electrician, ELE-ITI / Diploma. Priority to Exp. Bhavani Technologies, Vijayawada. Ph:9618342061, 9885922822

■ కృష్ణా జిల్లా, రాజధాని అమరావతి ప్రాంతంలో బీడీల డిస్ట్రిబ్యూటర్‌గా నియమించబడుటకు వాలంటీర్లుగా పనిచేసినవారు (Male) కావలెను. ఫోన్. 9490742290, 7013621199

■ Wanted a Male with Degree or PG to Work in a Ngo. Email Resume ravisow74@gmail.com

■ విజయవాడ, గుంటూరులలోని Zepto కంపెనీలో వర్క్‌చేయుటకు డెలివరి బాయ్స్ కావలెను. బైక్ ఖచ్చితంగా ఉండవలెను. ✆ 81255 12079

■ వరంగల్‌లో హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. సెల్: 8074465703, 9849038142.



గమనిక

[illegible]

నేడు పర్ణశాలలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



గూడూరు: మండలంలోని తరకటూరు శివారు పర్ణశాలలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు విగ్రహ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. రూ.30 లక్షల వ్యయ అంచనాతో కుర్చీలో ఆసీనుడైన 15 అడుగుల ఎత్తులో బాబా సాహెబ్ విగ్రహాన్ని జాతీయ రహదారి వెంట రూపొందించారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

పెడన: నందమూరు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలుత ఉదయం జాతీయ యువ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయవాడ సీతానగరం రామకృష్ణా మఠం స్వామీజీ జ్ఞాన ఆకర్షానంద స్వామి మాట్లాడారు. మధ్యాహ్నం నుంచి సంక్రాంతి సంబరాల్లో భాగంగా గాలిపటాల పోటీలు, రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు భక్తి గీతాలు, బొమ్మల కొలువులు, భోగిమంటలు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక సాంప్రదాయ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ జీఎం ప్రసాద్, కార్యదర్శి టి.మెహర్ బాబా, కరెస్పాండెంట్ కుమార్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ డి.బాబా, టి.సాయి కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీఆర్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

పెడన: తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం సంక్రాంతి సంబరాలు అని పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగ కుమారి అన్నారు. సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలను పెడన దేవాంగుల కల్యాణ మండపంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. నాగకుమారి మాట్లాడుతూ ఫౌండేషన్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాది లంక శెట్టి బాలాజీ మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో 1,700 సేవా కార్యక్రమాలు నిర్వహించి ఫౌండేషన్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గాజులు సాంబయ్య నాయుడు, ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్‌భాష, మహిళా విభాగం చైర్మన్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి



చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న తల్లులు, అధ్యాపకులు

భక్తిశ్రద్ధలతో మహాసుదర్శన హోమం

పెడన: పట్టణంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో శనివారం మహా సుదర్శన హోమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పరాశరం కృష్ణ ప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో హోమం జరిగింది. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు అగ్నిహోత్రం హరికృష్ణ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో పర్యవేక్షించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ చేశారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీవేణుగోపాలస్వామి గ్రామోత్సవం జరుగుతుందని హరికృష్ణ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేత



పెడన: పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగం విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు సంక్రాంతి పండుగ కానుకగా నూతన వస్త్రాలను అందజేశారు. వీటితో పాటు నూనె, సబ్బులు ఇచ్చారు. కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్‌పర్సన్ భర్త, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా, మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాలరావు, వైఎస్సార్ సీపీ 18వ వార్డు ఇన్‌చార్జి కోమట్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: నగరంలో పని చేస్తున్న పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతల యూనిఫాం, సబ్బులు, కొబ్బరినూనె తదితరాలను కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు శనివారం పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

19న ఆది వనవలమ్మ జాతర

మచిలీపట్నంటౌన్: నగరంలోని నిజాంపేటలో వేంచేసిఉన్న నూతి వీరయ్య ఆది వనవలమ్మ దేవి వార్షిక గ్రామోత్సవ సంబరం ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు నూతి వన వెంకటసత్యనారాయణ(రమణ), వన సాయిప్రసాద్, శ్రీనివాసరావు, రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరుగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ ఆదివారం నెల సంబరం జరుగుతుందని తెలిపారు.

సంక్రాంతి సంబరాలతో పోలీసులు ప్రజలకు చేరువ



నాగాయలంక: గ్రామీణ సంక్రాంతి సంబరాలతో పోలీసులు స్నేహపూరిత వాతావరణంలో ప్రజలకు మరింత చేరువవుతారని నాగాయలంక ఎస్‌ఐ కలిదిండి రాజేష్ పేర్కొన్నారు. పోలీసుల ఆధ్వర్యాన చేపట్టిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాగాయలంకలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఇంద్రకుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయన కబడ్డీ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. తొలుత ఆరు జట్ల కబడ్డీ క్రీడాకారులకు ఘనంగా స్వాగతం పలికారు. యువతను కోడిపందేలు, పేకాటలకు దూరంగా ఉంచాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసుశాఖ సంక్రాతి సంబరాలను చేస్తోందన్నారు. పీడీ గాజుల లక్ష్మీ ప్రసాద్, చిట్టా బాల పాపారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పలకు ఇరుముడులు

కె కొత్తపాలెం(మోపిదేవి): కె.కొత్తపాలెంకు చెందిన 33 మంది అయ్యప్ప స్వాములు శనివారం రాత్రి శబరిమల యాత్రకు బయలుదేరారు. స్థానిక శ్రీసీతారామాలయం పీఠం వద్ద గురుస్వామి రామకృష్ణ, చంటి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు దీక్ష చేసిన 33 స్వాములకు ఇరుముడుల కార్యక్రమం జరిగింది. అనంతరం శనివారం రాత్రి బయలుదేరి అయ్యప్ప జ్యోతి పూజకు అందుకోనున్నట్లు గురుస్వాములు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మచిలీపట్నం బ్రాంచి వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం యావన్మందికి తెలుపునది ఏమనగా... ఈ క్రింది షెడ్యూలులో చూపిన బొమ్మ సుబ్బారావు గారి కుమారుడు బొమ్మ గణపతి గారి స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేసుకుని పేరం నాగార్జున గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించు చున్నాము. కావున సదరు వ్యవహారానికి సంబంధించి ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు గానీ, జప్తులు, ఛార్జీలు, క్లెయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదాలు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోపు ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూల్ : కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఋలాకా, గూడూరు మండలం, మళ్లవోలు గ్రామ వందా ఋతీ ఏరియాలో చేరిన దస్తావేజు నెం. 10468/2022రు లో ఆర్.ఎస్. నెం. 1046రులో, య. 0-60 ట్లులో య. 0-10 1/2 ట్లు మేరకు భూమికి హద్దులు. తూర్పు : ఎస్. ఏసుబాబు, దక్షిణం : ఎమ్. శ్రీనివాస్, ఎమ్. సుబ్రహ్మణ్యం భూమి, పడమర: వి. ఆదిశేషు భూమి, ఉత్తరం: డొంక.

యు.వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, మచిలీపట్నం

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మచిలీపట్నంబ్రాంచి వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం యావన్మందికి తెలుపునది ఏమనగా.. ఈ క్రింది షెడ్యూలులో చూపిన నారేపాలెం రంగారావు గారి కుమారుడు నారేపాలెం వెంకట నారాయణ గారి స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేసుకుని నారేపాలెం వేణు గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించు చున్నాము. కావున సదరు వ్యవహారానికి సంబంధించి ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు గానీ, జప్తులు, ఛార్జీలు, క్లెయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదాలు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోపు ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలకు నా క్లయింట్ బాధ్యులు కారు.

[illegible]

ప్రకటన

[illegible]

అపరాల సాగులో సస్యరక్షణ చర్యలు



రైతుకు సూచనలు చేస్తున్న ఏఓ ఆంజనేయకుమార్

గూడూరు: అపరాల సాగులో సస్యరక్షణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.ఆంజనేయకుమార్ సూచించారు. ఆకులమన్నాడు, కప్పలదొడ్డి, కోకనారాయణపాలెం, పోసినవారిపాలెం ప్రాంతాల్లో వేసిన మినుము పంటలను శనివారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా పంటలో బంగారు తీగ, పల్లాకు తెగుళ్లను గుర్తించారు. వీటితో పంట ఎదుగుదల ఉండదని రైతులకు వివరించారు. బంగారు తీగ నివారణకు ఇమజితాఫిర్ కలుపు మందును ఎకరాకు 200 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. పల్లాకు తెగులు నివారణకు ట్రైజోఫాస్, ఎసిఫేట్, డైమిథోమేట్‌లలో ఏదో ఒక మందును వేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.



అన్నిరంగాల్లో దూసుకెళ్తున్న అవనిగడ్డ

అవనిగడ్డ: ఎన్నో చారిత్రక అంశాలకు నెలవైన అవనిగడ్డ విద్య, వైద్య, వ్యాపార పరంగా అభివృద్ధిలో దూసుకెళ్తోంది.



అవనిగడ్డ ప్రధాన సెంటర్



నాగాయలంక, కోడూరు, మోపిదేవి మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న అవనిగడ్డ 50 గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉంది. విద్యాభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపు పొందిన అవనిగడ్డ ఆధునిక వైద్యసేవలకు నిలయంగా మారింది. మండలంలోని పులిగడ్డ వద్ద అక్విడెక్ట్ దివిసీమకు స్వాగతం పలుకుతుంది.

- **కోచింగ్ సెంటర్లకు కేంద్ర బిందువు**

డీఎస్సీ కోచింగ్ సెంటర్లకు కేంద్ర బిందువుగా అవనిగడ్డ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయితే చాలు పది వేల నుంచి 20 వేల మంది ఇక్కడకు కోచింగ్ తీసుకోవడానికి వస్తుంటారు. ఈ సమయంలో హోటల్స్, టిఫిన్ సెంటర్స్, కర్రీ పాయింట్స్ కొత్తగా వెలుస్తాయి.

- **ఆధునిక వైద్యసేవలు**

గతంలో ఏ అనారోగ్య సమస్య వచ్చినా మచిలీపట్నం లేకపోతే విజయవాడ వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అవనిగడ్డలోనే ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. హరిత హాస్పటల్ గర్భిణులు, నవజాత శిశువులకు ఆధునిక వైద్యసేవలు అందిస్తుండగా, ఇటీవల ప్రారంభించిన ఎస్‌వీఎస్ హాస్పటల్‌లో అధునాతన యంత్ర పరికరాలతో ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. భారతి డెంటల్ హాస్పటల్‌లో ఎందరో దంత సమస్యలకు పరిష్కారం పొందారు. సాయి లేపాక్షి హోమియో ఆస్పత్రి మెరుగైన వైద్యసేవలు అందిస్తోంది.

- **చారిత్రక ఆలయాలకు ప్రసిద్ధి**

అవనిగడ్డలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి, శ్రీరాజ రాజేశ్వరి సహిత రాజశేఖరస్వామి ఆలయాలు ఐదొందల సంవత్సరాల క్రితం నెలకొల్పారు. దివిసీమ ఇలవేల్పుగా శ్రీలంకమ్మ పూజలందుకుంటున్నారు.

- **వాణిజ్య పరంగా ముందుకు**

హోటల్స్, రియల్ ఎస్టేట్, వాణిజ్య పరంగా అవనిగడ్డ గణనీయమైన అభివృద్ధి సాధిస్తుంది. కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ ప్రాంతాల రైస్‌కు ఇతర ప్రాంతాల్లో తీవ్ర డిమాండ్ ఉంది. నాగాయలంక మత్స్య సంపదకు పెట్టింది పేరు. వస్త్ర వ్యాపారంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

మెరుగైన వైద్యసేవలు



గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. గర్భిణులు, నవజాత శిశువులు మెరుగైన వైద్యసేవలు పొందుతున్నారు. నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లో నిర్వహించిన వైద్యశిబిరాలకు విశేష ఆదరణ లభించింది.

డాక్టర్ బాదర్ల సత్యనారాయణ,
హరిత హాస్పటల్, అవనిగడ్డ

అందుబాటులో ఆధునిక వైద్య పరికరాలు



గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇతర ప్రాంతాలకెళ్లకుండా అధునాత వైద్య పరికరాలతో ఇక్కడే ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నాం.

– డాక్టర్ పూజ రెడ్రౌతు,
ఎస్‌వీఎస్ హాస్పటల్, అవనిగడ్డ

సొంతింటి కల తీర్చాలని..



సామాన్యులు సొంతింటి కల నెలవేర్చుకోవాలని చూస్తున్నారు. భూములు కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకునేందుకు చూస్తున్నారు. ఎన్నో సౌకర్యాలతో 15 ప్రాజెక్టులతో హరివిల్లు ప్రజల ఆదరణ చూరగొంటోంది.

–వీఎల్ చౌదరి, హరివిల్లు డెవలపర్స్





























